# సాలెగూడు

యర్రగుంట్ల వరలక్ష్మి దేవి



సాహుకారు సభాపతి చాలజాగ్రత్తగల మనిషి. అతనిది మరీ అంతపెద్దదీ, చిన్నదీకాని బట్టల దుకాణం. వ్యాపారం మొత్తంమీద బాగానే సాగుతోంది. కాని అతను ఎక్కువగా మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి కుటుంబీకులకు అరువులిచ్చేవాడు.

ప్రతినెలా జీతాలు వుచ్చుకోగానే అరువుఖాతా లోవున్న లెక్కలో కొంతైనా జమకట్టందే వారికి తిరిగి అరువిచ్చేవాడుకాదు. కొందరు అరువుపెట్టి కావల్సిన బట్టల్ని తీసుకొని మరి ఆ దుకాణం వేపే పోనివాళ్ళున్నారు. వారినుండి బాకీ డబ్బును వసూలు చేయడం ఓ సమస్యే అయేది.

అలాగని అరు విప్వడం మానేస్తే వ్యాపారమే సాగదు. మూడొంతుల అతని వ్యాపారంలో రెండు వంతులు ఈ అరువు పద్ధతిమీదే సాగేది. డబ్బు ఎగవేసే బాపతు వసూళ్ళకు మొదట ఓ చాకు లాంటి యువకుణ్నే పెట్టుకున్నాడు. వాడు రెండు సంవత్సరాలు నమ్మకంగా పనిచేసి, మరి ఏ అవసరమొచ్చిందో ఓనాడు పన్నెండువందల మొత్తంతో పరారయేడు. సాహుకారు సభాపతి వాడిమీద పోలీసు రిపోర్టిచ్చి మరో రెండువందలు నష్టపోయేడేగాని ఫలితమేమీ దక్కలేదు.

ఆ సంఘటన జరిగిన కొన్నాళ్ళకు లోకయ్య ఆదివారం సెలవురోజున సభాపతిని ఇంటివద్ద కలుసుకుని మాట్లాడేడు–

"సాహుకారుగారూ! మీరెలాగైనా మీ బట్టలషాపులో నాకు ఉద్యోగం ఇప్పించాలి. బట్టల్ని అమ్మజూపే ఆసామిగానైనా, లేక మీ బాకీ వసూళ్ళుచేసే వానిగానైనా పనిచేస్తాను. మీరేపని చెయ్యమంటే ఆ పని చెయ్యడానికి నేను సిద్ధమే. నేను మిమ్మల్ని మోసం చెయ్యను. నేను చాలా ఇబ్బందిలోవున్నానండి. మీరు నన్ను ఎలాగేనా ఆదుకోవాలి." అని ప్రాధేయపడ్డాడు.

"ఇంతకీ నువ్వు ఏ ఊరివాడివి? ఇన్నాళ్ళు ఏం చేస్తుండేవాడివి?"

"నేనీఊరివాడినేసార్! నాకీ ఊరంతా బాగాతెలుసు. మీరు నన్ను ఇంతకుమునుపు చూసే వుంటారు. నేను తోపుడుబండిలో చేగోడీలు, జంతికలు, బజ్జీలు పెట్టుకుని వందన టాకీసు



## పునఃప్రతిష్ట

రాత్రి గడిచిపోతూందని త్వరపడి రాయడమేగానీ-
ఏం రాయాలి! ఎలా రాయాలి!
మనసు విసిగి పోతుందేమోనని సంతోషాన్ని ప్రదర్శిస్తూన్నట్టు-
సగం తాగొదిలిన స్తనాన్ని బిడ్డ చెంపకాన్చి
వచ్చిన కాస్త ఒంటరితనాన్ని పాలీకమర్చి
భద్రంగా రాత్రి బుగ్గల్ని చిదిమి దీపాలెలిగించిడమంటే
పగటి పాకోద్వేగాలూ, మాపటి పతివ్రతా ధర్మాలూ తెంచుకుని
వరించిన ఒక్కగానొక్క మురిపాల రాత్రి నాలుగ్గంటల్నీ ఎలాగోలా విలదీయడమంటే
ఎంత కష్టం! ఎంతదృష్టకష్టం!!
విశ్లేథైన జాలిపడ్తుంది కానీ నిమిషాలకి కనికరం వుండదు కదా!
పట్టుమని పది పదాలు మనసు తీరా ముద్రించుకునీ
విరువుకున్న, చెరువుకున్న క్షణాలు గుట్టలు, పర్వతాలయ్యాయి
అంతలోనే సృష్టి ఉత్సుకత
అంతలోనే పసి రోదన
అంతంత మాత్రం విశ్రాంతి పెరిగిపోయే అల్పటనీ
తరిగిపోయే ఓపిక మిగలలేని కాలాన్నీ
దూషించుకుని తనివితీరా దులపరిస్తే మాత్రం ఏం లాభం!!
రాత్రి నిండా, రాత్రంతా
బాధామయ రేపివాళ నిన్నలే
గడిచిపోతూంది అయిపోవచ్చింది రాత్రని గాభరాపడి పోవడమేగానీ
అనుభూతిలేని గరిటతో పాటూ తిప్పలేని భావోద్వేగ కలాన్ని
ఎక్కడని నడుం విరగ్గొట్టను?
ఎంతకని నిర్లక్ష్యం వహించను?
రాయి-రాయి-వ్రాయి-
పని-ముందు-పని
విసుగూ, రోగం
పెళ్ళాం విధులూ, తల్లిత్వాలూ
నశించవా ఇంక-ఇంక అసలు నశించవా
మైలురాళ్ళ బాధ్యతల ముళ్ళూ
బ్రతుకు పుంటి రాపిడి కవిత్వాలూ
వృధాజనిత రాతలూ, వ్రాతలూ

—కె.గీత

వద్ద అమ్ముతుండేవాణ్ణి. మా ఆవిడ ఇంటివద్ద ఎంతోరుచిగా వాటిని తయారుచేసి ఇచ్చేది. కాని రానురాను అక్కడ పోటీ ఎక్కువైపోయింది. కొత్త కొత్త తినుబండారాల వాళ్ళురావడం మొదలెట్టేరు. జనం ఆ కొత్త వస్తువులను తినడానికి ఆసక్తి చూపడం మొదలెట్టేరు. నావద్దవున్న మదుపు అంతంతమాత్రమే. నా వ్యాపారం దిగజారి, ఆ నష్టాన్ని మరి తట్టుకోలేక రెండు నెలలై ఏ ఆసరా లేక నేనూ, నా పెళ్ళాం, నా చిన్నకూతురూ అలా నిలబడిపోయేం. మీరే ఆదుకోవాలి."

"సరే-నన్ను ఆలోచించుకోనియ్యి. రెండు రోజులు పోయేకవచ్చి నన్ను కలువు. నీ ఇంటి యడ్రసు ఇచ్చిపో."

లోకయ్య తన చిరునామా ఇచ్చివెళ్ళిపోయేడు, చిగురించిన ఆశతో.

ఆ సాయంత్రమే సభాపతి నడుచుకుంటూ అలా వందన టాకీసు దగ్గరకు వెళ్ళేడు. అక్కడున్న వారిలో ఓ మధ్య వయస్సు తోవుడుబండీవాణ్ణి కలిసి అడిగేడు-

"ఏమయ్యా! మీకు లోకయ్య అన్న ఆసామి తెలుసునా? ఇక్కడకు మీలాగే తోవుడుబండీనితెచ్చి జంతికలు, చేగోణీలు అమ్మేవాడు."

"అవునండి-నాకు బాగా తెలుసునండి. కాని ఇప్పడీ వ్యాపారం చేయడంలేదండి. అతను అతి నెమ్మదస్తుడండి. ఇక్కడ రాటుపోటులకు తట్టుకోలేకపోయేడండి. చూస్తున్నారుగా ఇక్కడ బండీవాళ్ళ జోరు. వాళ్ళబండీయే ముందుండాలి. అంతా కుర్రసరుకు. ఏమైనా అంటే తన్నడానికి సిద్ధపడే మొరటువాళ్ళు. లోకయ్య తన సరుకు అమ్ముడుపోక నష్టపోయి రెండునెలలపైనయ్యిం టుంది. ఈ వ్యాపారంమానుకున్నాడు"

"మరిప్పడు అతని జీవనోపాధి?"


"ఏముందండి-ఎవరైనా సాహుకార్లింట్లో శుభ కార్యం జరుగుతే లోకయ్య పెళ్ళాం వంటకి, అతడు పైపనులకు పోతుంటారు. అవేన్నీ సంవత్సరం పొడవునా వుండవు కదండీ- ఇల్లుగడవడం కష్టమే"

"అతనిల్లెక్కడో మీకు తెలుసునా?"

"ఏమిసార్! అన్ని వివరాలడుగుతున్నారు. లోకయ్య మీకేమైనా డబ్బు బాకీయా?" అని లోకయ్య ఇంటియడ్రసు చెప్పడానికి సంశయించేడు.

"అదేమీ కాదు- నేనూ విన్నాను లోకయ్య, అతని భార్య శుభకార్యాలకు వంటకు పోతుం టారని. మాఇంట్లో చిన్న వ్రతముంది, అందుకే లోకయ్య సహాయం కోరదామని"

"అలాగా! తప్పకుండా పిలవండి. ఇద్దరూ చాలా మంచివారు. ఎంతిస్తే అంత పుచ్చుకునే. సాధు స్వభావం వాళ్ళది." అని ఆ ఆసామి లోకయ్య




ఇంటియడ్రసు చెప్పేడు.

లోకయ్య ఇచ్చిన యడ్రసు అదే. లోకయ్య నిజాయితీపరుడు అని తెలిసేక సభాపతి కొంతకుదుట పడ్డాడు. రెండు రోజుల తరువాత లోకయ్యవస్తే పనిలోకిపెట్టుకోవడానికి సాహుకారు ఒప్పుకున్నాడు. లోకయ్య సుమారుగా నలభైయేళ్ళవాడు. సన్నగా పొడవుగా వున్నాడు. శరీరం చిక్కినట్లుంది.

"లోకయ్యా! ఇది డబ్బుతో కూడుకున్న వ్యవహారం. ఇంతకుముందు ఈ పనిలోవున్న కుర్రాడు కొన్నాళ్ళు నమ్మకంగా పనిచేసి ఆఖరికి కొంతడబ్బుతో పరారైనాడు. వాడిమీద పోలీసు రిపోర్టింకావుంది. అందుకే నా ఈ తటపటాయింపు"

"సాహుకారుగారూ! నామాట నమ్మండి. నేనెంతో నిజాయితీతో పనిచేస్తానండి. అట్లాంటి దగుల్బాజీ పనిని నాప్రాణం పోతున్నాసరే చేయను. ఆకలితో మాడి చస్తానుగాని మిమ్మల్ని ఎప్పుడూ మోసగించను"

"సరే ఎంతియ్యమన్నావో చెప్పు. ప్రొద్దున్న డ్యూటీకి తొమ్మిదింటికి రావాలి. మళ్ళీ రాత్రి ఎనిమిదిన్నరకు కొట్టుమూసే వరకూ వుండాలి. మధ్యాహ్నం వంతులవారీగా ఒకరితరువాత ఒకరు ఓ గంటన్నర భోజనానికిపోవచ్చు. నువ్వు అప్పుల కలెక్షను లేనప్పుడు షాపులోవుండాలి సేల్సుమెన్‌గా నెలకు నాలుగువందలిస్తాను—ఆలోచించుకో", అన్నాడు సాహుకారు సభాపతి.

లోకయ్య మరింత ప్రాధేయపడిన తరువాత నెలకు జీతం నాలుగువందల ఏభై రూపాయలివ్వడానికి, సంవత్సరానికి పాతిక రూపాయిలచొప్పున జీతం పెంచడానికి సాహుకారు ఒప్పుకున్నాడు.

లోకయ్య పనిలోకి చేరేడు. లోకయ్య ఇంట్లో భార్య, తొమ్మిదేళ్ళ కూతురు వున్నారు. ముగ్గురు ఆ జీతంమీద బ్రతకాలి. కఠినమైన ఈ రోజుల్లో కష్టమైనపనే. కాని ఇంట్లో ఏ డబ్బూ, ఆనరాలేక వస్తులతో మాడేకన్నా ఇదికొంతలో నయమేకదా అని లోకయ్య అతని భార్య కొంత సంతోషించారు.

అలా ఓ నాలుగు నెలలు గడిచేయి. ఇంతలో సాహుకారి భార్య ధనలక్ష్మమ్మ జబ్బుపడింది. ఆవిడ చాలా స్థూలంగా వుంటుంది. అంతగా దేహపరిశ్రమలేక, తిండిమీద ఆసక్తి ఎక్కువగావుండడంవల్ల, ఆమెది వాతశరీరమైపోయి కీళ్ళు అవీ బాగానొప్పిచేసి మంచంమీంచిలేచి ఇంట్లో తిరుగాడే శక్తీ, ఓపిక కుంటుపడి అలా ఏవేవోమందులు తింటూ ఎక్కువకాలం మంచంమీద చేరగిలి కాలక్షేపం చేయనారంభించింది. ఇప్పుడు ఇంట్లో వంటకి, మిగతా పనులకు ఇబ్బంది వచ్చింది.

సభాపతి లోకయ్యతో మాట్లాడేడు. తనింటి ఇబ్బందిచెప్పి.

"లోకయ్యా! అమ్మగారు జబ్బుపడిపోయేరు. నా కుమార్తెలిద్దరూ పెళ్ళయి దూరంగా అత్తవారిళ్ళల్లో వుంటున్నారు. నా కొడుకు వ్యాపారం చెయ్యిరా అంటే వినక దూరంగా తిరుచునాపల్లిలో ఇంజినీరుగా ఉద్యోగం చేసుకుంటున్నాడు. ఇదీ పరిస్థితి. అందుకే మా ఇంట్లో నమ్మకమైన ఓ ఆడది కావాలి వంట చేయడానికీ, అమ్మగారిని చూసుకోడానికీ. నీ భార్య బాగావంట చేయగలదనుకుంటా. నువ్వు నాకు సహాయంచేస్తే సంతోషిస్తాను. ఆమెకు రెండుపూటలా భోజనం పెట్టి వందరూపాయిలు జీతమిస్తాను—ఏమంటావు?"

"మా ఇంటిదాన్ని అడిగిచెప్తాను బాబు!"

ఇంట్లో భార్యతో లోకయ్య ఆ విషయమే మాట్లాడాడు.

"మరినేను వాళ్ళింటికి రోజూ వంటకిపోతే, మరి మీసంగతి, మనపాప సంగతి ఎవరు చూసుకుంటారు చెప్పండి?" అని అడిగింది లోకయ్య భార్య సుబ్బమ్మ.

"దీనికేమే—ప్రొద్దున్నే మాఇద్దరికీ ఇంత ఉడకవేసి నువ్వు పనిలోకిపోతే, నేనూ పాపా తరువాతతింటామే. సాహుకారుగారు ఇబ్బందిలోవున్నప్పుడు మనమివేమీ ఆలోచించకూడదు. అమ్మగారి ఒంట్లో భాగున్నాక నిన్ను పంపించేస్తారులే. ఇంతకీ వాళ్ళింట్లో వున్నది ఇద్దరేకదా, పెద్దవంటేమీ కాదు—నీకేమంత శ్రమవుండదు. పైగా వందరూపాయిలు జీతం"

"సరిలెండి—రేపటినుండి పనిలోకిపోతా. మీరోసారి నావెంటవచ్చి ఆ ఇంటిని చూపెట్టండి."

ఇంట్లోకి వెళ్ళగానే ఆ వంటమనిషి సుబ్బమ్మను పలకరించి మాట్లాడింది. సాహుకారి భార్య...

"సుబ్బమ్మా! నువ్వుప్రొద్దున్న తొమ్మిదికి వచ్చేసెయ్యి. నేనూ, అయ్యగారు ఒంటిగంటకు భోజనం చేస్తాం. తొమ్మిదికి ఇంత ఫలహారం చేసిపెట్టు. భోజనాలయేక, వంటింట్లో అన్నీ సర్దేసి నువ్వు ఇంటికిపోవచ్చు. మళ్ళీ సాయంత్రం ఆయిదింటికివచ్చి నీ పనుల్నిచూసుకో. ఎనిమిదిన్నరకు మా భోజనాలయేక నువ్వూ భోజనంచేసి మీ ఇంటికి పోవచ్చు" అన్నది

అలా కొన్ని మాసాలు గడిచేక సాహుకారి భార్య ధనలక్ష్మమ్మ చాలా మంచిమనిషని సుబ్బమ్మకు రూఢయింది.

"ఏం సుబ్బమ్మా! ఏమిటా చింకిచీరలు, మాసిన చీరలు? ఏమి బాగాలేవు," విమర్శించింది ధనలక్ష్మి.

"మరేం చేయ్యమన్నారు చెప్పండి. బీదదాన్ని—అప్పటికీ వున్నవాట్లో కాస్త మెరుగైనవి ఉతుక్కొని శుభ్రమయేక కట్టుకుని వస్తున్నాను." అంది సిగ్గుపడుతూ.

"సరిలే—నావి బోలెడన్ని పాత చీరలున్నాయి. నేనుపెద్దగా వాడని చీరల్లో ఓ నాల్గింటినిస్తా, కట్టుకుంటావా లేక ఏమేనా అభ్యంతరమా?" అభిమానంతో అడిగింది ధనలక్ష్మమ్మ.

"ఎంతమాటమ్మా! మీరు నాకు తల్లిలాంటివారు. మీరు దయతో ఇస్తానంటే నేను కాదంటానా? సంతోషంతో కట్టుకుంటానమ్మా". అంది సుబ్బమ్మ.


మెల్లగాలేచి గదిలోని తన బీరువాతెరచి అందులోంచి ఓ నాలుగు కాటన్ చీరల్నితీసిచ్చింది. వాటిని అందుకొని సుబ్బమ్మ చూసింది. అవి కట్టుకున్నట్లేవు. పెద్దింటివారు ఏదో రెండు మూడుసార్లు కట్టుకొని వదలినట్లున్నాయి. సుబ్బమ్మ చాలా సంతోషించి అమ్మగారికి నమస్కరించింది.

ఆ మరునాటినుండి తన మాసిపోయిన, చవకబారు చింకిచీరల్ని తనింట్లో వదిలేసి అమ్మగారిచ్చిన మంచి చీరల్నే కట్టుకొని సాహుకారుగారింటికిపోతుండేది.

తరువాత మరికొన్నాళ్ళకు సాహుకారుగారి భార్య మరీ జబ్బుపడిపోయి మంచందిగలేని స్థితికివచ్చింది. మేడమీదున్న తన పడకగదికి ఆమెట్లన్నీ ఎక్కిపోలేక, దిగువభాగంలో అతిధులకోసం వుంచిన గదిలో తనవన్నీ అమరచుకొని, అక్కడ ధనలక్ష్మమ్మ పడకను ఏర్పరుచుకుంది.

ఓనాడు వంట మనిషితో అంది.

"సుబ్బమ్మా! నువ్వు చాలనెమ్మదస్తురాలవు. చాల నమ్మకంగా పనిచేస్తున్నావు. నా సంగతి చూసేవు కదా, నువ్వే ఇల్లంతా చూచుకో. నీకో తొమ్మిదేళ్ళ కూతురు నీ ఇంటిదగ్గరవున్నదన్నావు. ప్రొద్దున్న నీవెంట నీ కూతుర్ని తెచ్చుకో. అది నాకు కాలూ, కీలూ రాయడానికి పనికొస్తుంది. నీతో



బాటు రెండువూటలా ఇక్కడే భోజనం చేస్తుంది. కాని నాదోకోరిక నువ్వు మధ్యాహ్నం ఇంటికి పోకుండా ఇక్కడే వుండిపోవాలి. రాత్రి కావలిస్తే పడుకోడానికి భోజనాలయేక మీ ఇంటికి పోవచ్చు. నీకు జీతం అయ్యాగారికిచెప్పి మరో ఏభై ఇప్పిస్తా. నువ్వు కట్టుకోడానికి మరిన్ని నా పాతచీరల్నిస్తా– ఏమంటావు"

సుబ్బమ్మ మంచిమనిషి. అమ్మగారంటే ఎంతో అభిమానం, గౌరవమున్నా, కాదనలేకపోయింది.

"అలాగేనమ్మా– మీ ఆరోగ్యం కుదుటపడేవరకూ అలాగే వుంటానమ్మా"

ఆ మరునాటి నుండి సుబ్బమ్మ ప్రొద్దున్నే కూతుర్ని తన వెంట తీసుకొని వచ్చి మళ్ళీ రాత్రి భోజనాలయేక ఇంటికి తిరిగి పోతుం డేది. సుబ్బమ్మ కూతురు అమ్మగారికి చిల్లరమల్లర పనులు చేసిపెడ్తుండేది.

సుబ్బమ్మ పనిలోకి చేరి ఎనిమిది నెలలు గడిచే సరికి రెండు వూటలా కడువునిండా మంచితిండి తింటుండడంతో, దేహానికి కాస్త కండపట్టి నిగారిం పుతేలింది. చామనఛాయలో, పెద్ద కళ్ళతో, తీరైన ముఖంతో, మంచి అంగసౌష్టవంతో చక్కగా రూపుదిద్దుకుంది.

ఓనాడు సాహుకారు సభాపతి మధ్యాహ్నం ఒంటిగంటకు భోజనానికి ఇంటికి వచ్చాడు.

ఆ సరికి అతని భార్య ఆమె గదిలో భోజనం చేసి నిద్రపోతుంది. దగ్గరలో చాపమీద సుబ్బమ్మ కూతురు పడుకుని వుంది. సభాపతి బట్టలు మార్చుకోడానికి మేడమీదకు వెళ్ళాడు, 'సుబ్బమ్మ! పెరట్లో ఆరవేసిన పంచవుంటుంది తెచ్చివ్వు," అని చెప్పి.

అతను తన పడకగది ప్రక్కనే వున్న బాతురూ ములోకి వెళ్ళి, కాళ్ళు చేతులు ముఖం కడుక్కుని గదిలోకి వచ్చేసరికి గదిగుమ్మం వద్ద సుబ్బమ్మ నీటుగా, చాకింటి చీరలో చేతిలో పంచతో నిల బడివుంది. అప్పుడు సభాపతి ఆమెను మొదటి సారిగా తేరిపార చూసాడు. పుష్టిగా, అందంగా తోచింది సుబ్బమ్మ. ఏభైఏళ్ళ సభాపతి గుండెల్లో అలజడి మొదలైంది.

అయిదు నెలల క్రితం అతని భార్య ధనలక్ష్మమ్మ అతనితో అన్నమాటలు గుర్తొచ్చాయి.

"చూడండి – నా ఆరోగ్యం ఏమీ బాగులేదు. కీళ్ళనొప్పుల్తో నేనెంతో బాధపడుతున్నాను. మీకు తెలి యదా? మరి ఈ వెర్రివేషాలేమిటి? మీరేం చిన్నా వాళ్ళుకాదు. మన ముచ్చట్లన్నీ తేరాయి, బుద్ధిగా మీ గదిలోకి పోయి రామా, కృష్ణా అనుకుంటూ పడుకోండి."

ఈ అయిదు మాసాలూ అతనికి పస్తే. అందుకే

## 'మూడో ప్రపంచ' యుద్ధం

దేశాల దేముంది
ప్రపంచ పటాల్లో పడుంటాయి అచేతనంగానే
మనుషులంతా సరిహద్దు రేఖలుగా పరుచుకుంటున్నారు కదా!

నాటకాలన్నీ తెరవెనుకే సాగుతాయి
పాత్రధారులూ అసలు రూపాన్ని
గ్రీన్ రూముల్లో భద్రంగా దాచుకునే వస్తారు
అంతా 'బ్లాక్ ట్రాజెడీ'
నోమేన్స్ లాండ్‌ల్లో వేషాలు మార్చిన ఒప్పందాల రద్దీ
రణరంగంలోకి మనల్నెవరు నెట్టారో మనకు తెలీదు
మన చేతిలో ఆయుధం ఎలా మొలిచిందో కూడా తెలీదు

పైనెవరో తీగ లాగుతారు
తోలు బొమ్మ కదులుతుంది
కత్తి పదును శ్వాసిస్తుంది తూటా గుసగుసగా చావు కబురు తెస్తుంది
హత్యకూ ఆత్మహత్యకూ తేడా తెలీకనే రాజ్యాంగాన్ని సవరిస్తారు

ఒకటో యముడు మూడో యముడు
ఒకేసారి వేదిక మీద జారిపడతారు
దేహాల మధ్య బారికేడ్లు గస్తీ తిరుగుతాయి
ప్రతి శవమూ ఓ చెక్‌పోస్ట్‌గా మారి ముద్దర లేస్తుంది
స్మశానాల్లో జీవన పరిమళందేశాల్లో శవాల అడివి
ఉదయాన్నే నేలకూలిన చిగురు మొక్క కొమ్మకు
తూటాల్లను అమరుస్తారెవరో

ఓ బలహీన క్షణాన
*1947 నుంచి ఎ.కె. 47లోకి బిసి ల్లోంచి 1994 లోకి...*

** ** ** ** ** ** ** **

సంతకాలు మాట మార్చినప్పుడు వేలిముద్రలు
మాత్రం ఏం చేయగలవు. తీర్మానాల కింద కత్తి పదునే ఆమోదముద్ర
ఇక వెన్నుపోటుతో పనిలేదు. రహస్యాసలే లేవు. కుట్రకు తంత్రా
లేవి. ప్రతివాడూ గోచి పెట్టుకుని గోదా పరుచుకుని తొడ చరుచు
కోవడమే. మాటకు విలువ లేదు అంతా ఆంగికమే. కన్నీళ్ళ రూపాన్ని
తుడిచేసి మాస్కుల్లో మునిగిపోవడమే.
నా లోపల ఎవరో పహారా కాస్తున్నారు. నాలోంచి ఎవరో వెళ్ళిపోతున్నారు.
శవాలను కలిపికుట్టే చర్మకారుడి కోసం వెతికీ వెతికీ నేను
వాడ వాడనూ పెనవేసే శిథిలాన్నయాను.

** ** ** ** ** ** **

జెండాలను బుడ్డ గోచిలుగా దోపుకుని
దేశాలే మానవ సరిహద్దులు దాటి దొంగ పర్యటనలు చేస్తుంటాయి.
ముఖాల్లో మర్మాంగాలుంటాయని పాద యాత్రికులకు తెలీదు
అద్దాలంటే వాళ్లకు భయం–
రణరంగ స్థలం మీద
నా ఛిడి భాగాలను ఒక్కటొక్కటిగా పోగు చేస్తున్నాను
ఇంకా కొన్ని చితుకులు దొరకాల్సివుంది
అప్పటి దాకా యుద్ధ భూమే మాతృ భూమి...

–ప్రసేన్

# ముక్కలౌతున్న బతుకులు

వాళ్ళంతా చతుర్ముఖ పారాయణంలో
పి.హెచ్.డి. పట్టాల కోసమన్నట్లు అహోరాత్రం శ్రమిస్తుంటారు
ఊహల ఆకాశంలో రంగు రంగుల భవన సముదాయం
దర్జాగిరీ జీవితానికే దస్తావేజులు రాస్తూంటాయి
దురాశ దూరపు కొండల నునుపుదనమై కవ్విస్తూంటుంది
జాక్‌పాట్ ఛాన్స్ ఎండమావై ఊరిస్తూ ఎప్పటికీ గొంతు తడారనీదు
కాలం వాళ్ళ చేతుల్లో సిగరెట్టై కాలీ కాలీ
సంసారాల్లో బూడిద నిండుతుంటుంది
ఆరేళ్ళ పసిపాప ఒళ్ళో కూచొని దోబూచులాడుతున్నట్లు
ఆట ఆటకూ 'లైఫ్' చేపపిల్లలా చేతికి చిక్కుతూనే
ఛాంపియన్ కిరీటం బుడుంగున మునిగి మాయమౌతుంటుంది
'సీక్వెన్స్'లో అపజయాల వెక్కిరింతలు విస్తరిస్తూ పోతుంటాయి
ఆశ అల్లంత దూరంలో వెండికొండలా మెరుస్తూ పరుగు ఆపనీదు
బద్ధకం బద్దె పురుగై బాధ్యతా వలయాన్ని భగ్నం చేస్తుంది
నిర్లక్ష్యం నిప్పకణికై శ్రమ జీవితాన్ని తగులబెడ్తుంది
అయిదు కావడం ఆలస్యం కళ్ళు ఆఫీసు ఫైళ్ళు మీంచి
అమాంతం క్లబ్బులో కలర్స్ మీద వాల్తాయి
నిరంతరం యాభై రెండు రంగుల్ని
'క్లిక్' మనిపిస్తూ మెదడు కెమేరా!

వాళ్ళ రాక కోసం ఇళ్ళ గుమ్మాలు
గుహల్లా నోళ్ళు తెరుచుకు చూస్తుంటాయి
ఇల్లాలి కళ్ళ రెటీనాలపై ఒక గాయం
అంతకంతకూ పచ్చిదౌతూ సలపరం పుట్టిస్తూంటుంది
పిల్లలు– నాన్న రాల్చే ప్రేమ చినుకు కోసం
బెట్ట కొట్టిన గుండెల్తో ఎదురుచూస్తుంటారు
ఉదయం నుండీ ఒక్క షోలోనూ విజయం వరమివ్వని క్షణాన
కడుపులో పేగులు పేక ముక్కలై వెక్కిరిస్తాయి
ఖాళీ జేబులు అన్న పానీయాలను పలవరిస్తాయి
విసిరిన కార్డుల్లా కాళ్ళు రెండూ వచ్చి ఇంట్లో పడ్తాయి
ఆకలి దప్పుల ఆరని మంటలపై భార్య చాకిరీ వర్షమై కురుస్తుంది
పిల్లలు నెలకో రెణ్నెల్లకో కనిపించి పలకరించే
దూరపు బంధువులౌతారు
ఆలనా పాలనా గాలి కొదిలిన నేరం అటుంచితే
ఉన్న అరకొర సంపదా విలువైన ప్రతి వస్తువూ
వాళ్ళ చేతుల్లోంచి మేజిక్ షోలో కుందేలు పిల్లల్లా మాయమౌతాయి
అందిన చోటల్లా అప్పుల కొండలు వెలయించింది కాక
ఆఖరికి ఆలి తాళిని కూడా తాకట్టుకు తరలించే అర్భకులౌతారు

నేనిప్పుడు ముక్కలౌతున్న బతుకు చిత్రాల
పునస్సమ్మేళనా సౌందర్య రూపాన్ని స్వప్నిస్తున్నాను
ఇంట్లో వసంతాన్ని వీధుల్లోకి తరిమేసి
సంసారపు టెడారుల్ని విస్తరిస్తోన్న విలాస పురుషత్వాన్ని ద్వేషిస్తున్నాను
ఉన్నపళంగా ఉన్నత హోదాలో వెలిగి పోవడమంటే
ఎగిరి ఆకాశపు ఉట్టిని అందుకోవాలని ఉబలాట పడటమే!
రారాజులా భోగాల పల్లకీలో జేజేలు అందుకోవాలనుకోవడమంటే

ఆ కాస్త జీవిత సౌఖ్యాన్నీ మసి చేసుకుని మోడుగా మిగలడమే!
ఇంతకీ వాళ్ళు తక్షణం అప్రమత్తం కావల్సింది–
జీవితం జోకర్ ముక్కై వెక్కిరించకుండానూ
ఊహలు పేక మేడలు కట్టకుండానూ!

– ఎమ్వీ రామిరెడ్డి

ముప్ఫైఏళ్ళ చక్కని పడుచు సుబ్బమ్మను చూసేసరికి అతని మనస్సు మరి నిలవలేదు. కాంక్షనిండిన కళ్ళతో ఆమెను చూస్తూ మెల్లిగా దగ్గరగా వచ్చి ఆమె అందిస్తున్న పంచను అందుకోక ఆమెనే అందుకొని తన బాహువుల్లో బంధించాడు.

"ఒద్దుబాబూ! ఇది చాలా అన్యాయం! గతిలేక మీ పంచను చేరిన దానను. ఇలా మీరు ప్రవర్తించవచ్చా? అమ్మగారు చాలా మంచివారు. వారికి మీరు ద్రోహం చేయకూడదు. అలాగే మా ఆయన సంగతి కూడా మీకు తెలియందికాదు: మీ మీద, నా మీద ఎంతో నమ్మకంతో మీ ఇంటికి పంపారు. వారికి నేను ద్రోహం చేస్తే నాకు మహాపాపం చుట్టుకుంటుంది. దయచేసి నన్ను వదలండి – మీకు దండంపెడ్తా" అని బ్రతిమాలింది.

"ఈ ఒక్కసారికి నా మాటకాదనకు. నా భార్యకు నేను శారీరకంగా దూరమై చాలాకాల మైంది. నీకూ ఆ సంగతి తెలుసు.. నువ్వు చాలా అందంగా వున్నావు. నిన్నువదలలేను. నీ కుటుంబాన్నంతట్నీ నేను ఆదుకుంటున్నాను. నీకూ ఏలోపమూ రానీయను. ఇకముందు నువ్వేమి చెయ్యమన్నా అది చేస్తాను. నా మాటవిను. ఈ ఒక్కసారికీ నా మీద దయచూపు." అని ఆమె పెనుగులాడుతున్నా బలవంతంగా ఆమెను మంచంమీదకు లాగి ఆమెను ఆక్రమించుకున్నాడు.

సాహుకారు సభాపతి ఏ బొజ్జనూ పెంచలేదు, లావెక్కలేదు. ఆరోగ్యంగా, దృఢంగా వున్నాడు. ఆ అమాయకురాలిని వశపర్చుకోడం పెద్దగా కష్టమవలేదు. కొంతసేపటికి సభాపతి కోర్కెతీరి, తృప్తిగా లేచేడు. ఆమె కంటమున్నీరుగా అలా మంచంమీద కూర్చుండిపోయింది. సభాపతి బాత్ రూంలోకి పోయి ముఖం కడుక్కుని వచ్చాడు. పది నిముషాలు పోయేక అన్నాడు –

"సుబ్బమ్మా! ఏడవకు, నీకూ తెలుసు నేనెంత మంచివాణ్ణో. ఇన్నాళ్ళూ నిన్నుకన్నెత్తి చూడలేదు. నీ చిటికెన వ్రేలుని కూడా తాకలేదు. కాని ఈనాడు అనుకోకుండా నీ చక్కదనాన్ని చూసి తట్టుకోలేకపోయాను. దయచేసి అమ్మగారికి గానీ, లోకయ్యకు గానీ ఈ సంగతి చెప్పకు. వారికి తెలిస్తే ఈ రెండు కుటుంబాలు సర్వనాశనమై పోతాయి. నేను మరి తలెత్తుకొని తిరగలేను నన్ను క్షమించు. ఈ సంగతి మరచిపో. పద భోజనం చేద్దాం."

సుబ్బమ్మ మెల్లగా లేచి ముఖం కడుక్కుని వచ్చి పైటకొంగుతో ఒత్తుకొని మేడదిగింది. ఆమె మెదడులో తుపాను చెలరేగనారంభించింది.

### గాంధారి

నెఫ్రీ రాణి, రాజైన అయిదవ హెన్రీని చంపడానికి కుట్రపన్నిందనే అభియోగంపై 3 సం.రాల పాటు కారాగార వాసం అనుభవించింది. పెవిన్సీ కోటలో కళ్లకు గంతలుకట్టబడి జైల్లో వున్నదామె. ఆమె వద్ద కొన్ని తాంత్రిక శక్తులున్నవనీ, కళ్లతోచూసి, ఆమె ఎదుటి వారిని శిక్షించగలదనీ ఓ నమ్మిక రాజ్యంలో వుండేది. అందువల్ల ఆమెకాశిక్ష విధించబడింది.

—కొడిమెల

ఓనాడు ధనలక్ష్మమ్మ సుబ్బమ్మతో అంది – "మేముప్రొద్దున్న వంటను రాత్రికి గాని, రాత్రి వంటను ఆ మరునాటికి గాని తినము. అందుచేత ఏమైన వంట పదార్థాలుండిపోతే నువ్వువాటిని, నీకోటిఫిను కారియర్నిస్తా, మీ ఇంటికి తీసుకొనిపోతుండు. లోకయ్య తింటాడు. ఏమీ సంకోచించకు"

ఆ రాత్రి త్వరగా కూతుర్ని తీసుకొని టిఫిను కారియరుతో ఇంటికి చేరింది. లోకయ్యకు ఆ భోజనం పెట్టింది, కారియరు విప్పి, లోకయ్యతృప్తితో తింటుంటే అంది–

"'ఏమండీ! నేను ఆ సాహుకారింట్లో మరి పని చెయ్యలేనండి – మానేస్తాను."

బాంబుప్రేలినట్లు లోకయ్య ఉలిక్కిపడ్డాడు. సుబ్బమ్మ వైపు నిదానంగా చూస్తూ అడిగేడు–

"అదేమీ ఏమైంది.?"

"ఆ సాహుకారు చూపులు, చేష్టలు అదోలాగున్నాయండి. అతను మంచివాడు కాడని నాకు తట్తోంది. ముందుగానే జాగ్రత్త పడడం మేలని,' అని ఎలాగో గొణిగింది నిజాన్నిదాచి.

లోకయ్య నవ్వేసాడు – "వెర్రిదానా! అంతమాత్రానికే బెదిరిపోతే ఎలాగే. అతను మంచివాడే. ఇంతకీ నీ జాగ్రత్తలో నువ్వుంటే నిన్నేమీ చెరపలేడు. తప్పకొని తిరుగుతుండు, నీకనుమానమైతే. అతనికేమీ లక్షాధికారి, కావాలంటే అతని కాళ్ళ దగ్గరకు ఎందరెందరో వస్తారు. నీలాంటి బీదది, సామాన్యురాలు అతనికెందుకే! లేనిపోని సంశయాలను పెట్టుకొని నోటిదగ్గరున్న కూడును విసరికొట్టకు. అతని కొలువులో మనం చేరింతర్వాత ఈ సంవత్సరమంతా తిండికీ, బట్టకీ, పై ఖర్చుకూ ఏ లోపంలేక హాయిగా బ్రతుకుతున్నాం. మరిప్పుడు నీ జంకుతో అవన్నీ పోగొట్టుకొంటే మనం వీధినపడి ముష్టెత్తుకోవాలి – ఆలోచించుకో. అతను చాలామంచివాడు. అతణ్ణి అపార్థం చేసుకోకు."

లోకయ్య మాటలు ఆమెలో ఏవేవో సుడిగాలుల్ని రేపుతుంటే మారుమాట్లాడలేక అలాదిక్కుల్ని చూస్తూ సుబ్బమ్మ కూర్చుండిపోయింది. తిరుగుబాటు చేయలేని సాత్వికురాలు. ఏమని చెప్పగలదు? తను నైతికంగా పతనమయిందని చెప్పగలదా? దాని పరిణామం ఏమవుతుందో! తన భర్త తనని అసహ్యించుకొని తనని ఇంటినుండి గెంటివేస్తే తనేమైపోవాలి? పోనీ అమ్మగారికి చేప్తే – అదీ దారుణమే అవుతుంది.

ఆమె తనని ఎంతో ఆప్యాయంగా చూసుకుంటోంది. ఆమె ఎన్నో చీరల్నిచ్చింది. తనకి, కట్టుకోమని. దుకాణం నుండి బట్టల్ని తెప్పించి తనకి సపర్యలు చేస్తున్న పాపకి గౌనులు కుట్టించి ఇచ్చింది. కావల్సిన తిండిపెడ్తోంది. తనని అన్ని విధాల ఆదరిస్తోంది. అటువంటి మహాతల్లికి ఆమె భర్త తనను బలాత్కారించి తన కోర్కెను తీర్చుకున్నాడంటే, ఆమె ఆ అసహాయ స్థితిలో ఎంతటి మనస్సు కోతకి గురౌతుందో!

మరి సాహుకారికి ఏమని చెప్పగలదు? చెప్పినా అతడు వినే స్థితిలో వున్నాడా? అతడి కామప్రవృత్తిని తను నిరోధించగలదా? అతడు నేర్పుగా తన కాంక్షను తీర్చుకొని తనని పతితను చేయనే చేసాడు. ఇక తనకి మిగిలిందేముంది? పోనీ ఆత్మహత్య చేసుకుందామంటే తనకి బ్రతుకుమీద ఆశ ఇంకా చావలేదు. కూతురుపైనా, భర్త లోకయ్యపైన మమత, మమకారం తనకి పోలేదే!

ఆ మరునాడు సుబ్బమ్మ యాంత్రికంగా పనిలోకి వచ్చింది. సాహుకారు సభాపతి మనస్సులో సంఘర్షణ లేకపోలేదు. ఎన్నెన్నో నీతి సూత్రాలను వల్లెవేసుకున్నాడు. కాని ఆఖరికి ప్రయోజనం లేకపోయింది. ఓ వారం రోజులు గడిచేసరికి మళ్ళీ పాడు మనస్సు కోరికతో విజృంభించింది.

ఆనాడు మధ్యాహ్నం భోజనానికి వచ్చాడు. పక్కవాటుగా సుబ్బమ్మను చూస్తూనే భోజనం చేసాడు. మరేమాటా మంతీలేక, భోజనమయేక భార్య గదివద్దకు వెళ్ళాడు. ధనలక్ష్మి గజలక్ష్మిలా మంచమంతా నిండి గాఢంగా నిద్రపోతోంది. మరేపనీలేక పాప దూరంగా చాపమీద పడుకొని వుంది. తిరిగి భోజనం గదిలోకి వచ్చాడు. సుబ్బమ్మ వడ్డించుకొని తింటోంది.

'సుబ్బమ్మా! నీభోజనమయేక వీధి చివర కిళ్ళీబడ్డీకి పోయి రెండు మీఠాకిళ్ళీలు తీసుకురా,' అని డైనింగ్‌టేబుల్ మీద ఓ రూపాయి బిళ్ళను పెట్టి మేడమీదకు వెళ్ళాడు.

మరో ఇరవై నిమిషాలకు అడుగులో అడుగువేసుకుంటూ, రెండు కిళ్ళీలను తీసుకొని. మేడమీదకు సభావతి గదికి వెళ్ళింది. అసరికి కొత్త పెళ్ళికొడుకులా తెల్లని పంచతో మంచంమీద కూర్చున్నాడు. రబ్బరు ఫోమ్‌పరుపుపై తెల్లని సిల్కుదుప్పటి పరచివుంది. ఓమూల టేబుల్‌పైన మూడు ఊదొత్తులు వెలుగుతూ చక్కని సువాసనల్ని గదంతా వెదజల్లుతున్నాయి. గుమ్మంవద్ద నుండే చేతిలోకి కిళ్లీలను చూపింది. 'ఇలారా' అని మెల్లగా పిలిచాడు. మోహంతో అతని గొంతుబరువెక్కివుంది. సుబ్బమ్మ మెల్లగా మంచాన్ని సమీపించింది. కిళ్ళీలను అందించింది. సభాపతి ఒక కిళ్ళీని వేసుకొని, రెండో కిళ్ళీని తినమని సుబ్బమ్మ కిచ్చాడు. ఆమె చేతిని పట్టుకొని మంచంమీద తన ప్రక్కన కూర్చోబెట్టాడు. సుబ్బమ్మ గుండెలు అదరడం మొదలెట్టాయి.

"'సాహుకారు గారూ! మీకిది న్యాయంగా వుందా? పొట్టగడవక నేనూ, నా భర్తా, నా కూతురు మీ ఇంటచేరి, ఊడిగం చేస్తుంటే మీరిలా నా అసహాయస్థితిని దోచుకోవడం ఏమైనా ధర్మంగా వుందా? నన్ను శారీరకంగా కాక, మానసికంగా కూడా ఎంత నీచ స్థితికి దిగజార్చి బాధిస్తున్నారో గ్రహించలేరా? మాపై జాలి చూపి ఈ అక్రమ కార్యం నుండి నన్ను విడుదల చేసి రక్షించలేరా?" అని సభాపతి ముఖంలోకి సూటిగా చూస్తూ అడిగింది.

సాహుకారు సభపతి మొదట కాస్త చలించినా, అంతలోనే మోహాన్ని తట్టుకోలేక ఆమెను కౌగలించుకొని "సుబ్బమ్మా! నన్ను క్షమించు. నేను చాలా బలహీనుణ్ణి. నిన్ను పొందందే బ్రతకలేను. నువ్వుకాదని నన్ను తోసిపోతే, నేను తప్పక ఆత్మహత్య చేసుకుంటా. నన్ను కరుణించి నాపై ప్రేమచూపు." అని ఆమెను పరుపుపైన వాలేటట్లు చేశాడు.

సుబ్బమ్మ గాఢంగా నిట్టూర్చి కళ్ళుమూసుకుంది. కాస్సేపటికి కాంక్షతీరాక సభాపతి లేచాడు. "సుబ్బమ్మా! పై వారం నేను విజయవాడ వెలుతున్నాను పనిమీద. ఈ పట్నంలో కొంటే రహస్యంగా వుండదని, విజయవాడలో నీకొక మంచి బంగారు గొలుసుకొని తెస్తాను. అందమైన నీ మెడ ఎంత బోసిగా వుందోచూడు. వచ్చేవారం వేసుకుందువుగానీ ఆ గొలుసు. ఎవరేనా అడిగితే అది గిల్టునగని పాతిక రూపాయిలకు అమ్మగారు కొనిచ్చారని చెబ్దువుగాని. చిల్లరఖర్చుకు ఇది వుండనియ్యి, అని ఆమె చేతిలో ఓ వంద రూపాయల్ని వుంచాడు.

బాత్‌రూములోకి వెళ్ళి ముఖం కడుక్కొని, చీరనూ జుత్తునూ సరిచేసుకుని సుబ్బమ్మ వచ్చేసరికి, సభాపతి దొంగతనంగా వంటింట్లోని పాలన్నీ కడుపార త్రాగేసి తృప్తిగా పడుకునే మార్జాలం చందాన, ఆ మెత్తనిపాన్పు మీద కాళ్లు జాచుకొని పవ్వళించి వున్నాడు.

సుబ్బమ్మ అతడ్ని చూసి మళ్ళీ బాధగా నిట్టూర్చి కదిలి, మెల్లగా మేడదిగి అమ్మగారి గదివద్దకు వచ్చి చూసింది. ధనలక్ష్మమ్మ ఇంకా మగతగా పడుకునే వుంది. ఆమె కాళ్ళను ఒత్తుతోంది సుబ్బమ్మ తొమ్మిదేళ్ళ కూతురు. బరువుగా అక్కడ నుంచి కదిలి హాలులో ఓ ప్రక్కగా చాప పరచుకుని నడుం వాల్చింది సుబ్బమ్మ.

పాపం! ఆమె హృదయం రగులుతోంది. ఆమె మనస్సులో ఏమేమో ఆలోచనలు చిందవందరగా వున్నాయి. తన భర్తకీ, తన కూతురికీ ఎన్నాళ్ళీ దాస్యం? తనకు శారీరకంగా, మానసికంగానే కాక అవినీతిపరమైన ఈ బానిసత్వమెన్నాళ్ళో! ఈ సాలెగూడు నుండి తనకి విముక్తి ఏనాటికో! ●